

## అంజన్న సన్నిధిలో కార్తీక శోభ

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 28:** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామ శివారు లో గల శ్రీ సహకార ఆంజనేయ స్వామివారి ఆలయంలో కార్తీక మాసం మంగళవారం సందర్భంగా దీప కాంతులతో అంజన్న సన్నిధి కార్తీక శోభ సంతరించుకుంది,ఆలయ పరిసర ప్రాంతాలు దీప కాంతుల వెలుగుతో కనుల పండుగ కనిపించాయి,




బుధవారం 29 అక్టోబర్ 2025 | పేజీలు : 10




### అవినీతి నిర్మూలనకు
# అందరూ కృషి చేయాలి

**ఉద్యోగులు, నిజాయితీ, నిష్పక్ష పాతః ముగా , బాధ్యతాయుత భావనలతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు.**

**సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని, అధికారులతో కలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి, విజిలెన్స్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు.**

### జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**సంగారెడ్డి , అక్టోబర్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ు వృత్తికి విలువతెచ్చేది నైతికత అని , విధినిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత, నిజాయితీ విలువలను కాపాడడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి యొక్క బాధ్యత అని అన్నారు. పారదర్శకత తో మంచి పాలన సాధ్యమవుతుందని, సమగ్రతతో సేవలందించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని ఆమె సూచించారు.ప్రతి శాఖాధికారి తన కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో బాధ్యత, సమగ్రత విలువలను పెంపొందించాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో సి హెచ్ శ్రుత కీర్తి, ఎస్‌పి, రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆర్‌సీపురం యూనిట్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , సతీష్ రెడ్డి, డీఎస్‌పి, వివిధ శాఖల అధికారులు, ఆర్‌సీపురం యూనిట్‌కు చెందిన విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.





### తడిసిన వడ్లతో
## రైతాంగం ఆగం!

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 28** నిన్న అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం రైతుల కష్టానికి నీళ్లు తెచ్చింది. వడ్లు కోతకు సిద్ధమవుతుండగా పడిన వానతో, కల్లాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దగా మారి రైతుల ఆశలు మట్టిలో కలిసిపో యాయి. మెదక్ జిల్లా చిలిపిచెడు మండలం జగ్గంపేట గ్రామానికి చెందిన యువ రైతు నిరుడి నర్సింలు, కొనుగోలు కేంద్రం వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్న పంట తడిసి నష్టపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.“సీజన్ మొత్తం శ్రమించి చివర్లో వాన పంటను తీసుకుపోయింది. ఇప్పుడు ప్రభుత్వమే కొనకపోతే ఈ వడ్లు పాడవుతాయి,” అని నర్సింలు బాధతో అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇదే దృశ్యం కనిపిస్తోందని టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి బసాపురం నగేష్ ముదిరాజ్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.“రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత ౦లు ఆగమవుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని రైతులు కూడా వడ్లు నానిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నాడా? ఉంటే ఎక్కడ ఉన్నాడు?**


ప్రభుత్వం వెంటనే తడిసిన వడ్లను కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. పేపర్ ప్రకటనలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి,” అని నగేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## పైతర లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్



కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 28, గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకొని రైతులు గిట్టుబాటు ధర పొందాలని డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రంగంపేట సహకార సంఘం అధ్యక్షులు అరిగి రమేష్ అన్నారు. కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో రంగంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి నిర్ణయించిన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తీసుకురావాలని ధాన్యం తూర్పుర పడితే తరుగు ఉండదని అన్నారు. ప్రతి ఏటా లారీల కొరత ఇబ్బంది రైతులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీజన్లోనైనా లారీల కొరత సమస్య ఉండకుండా రంగంపేట సహకార సంఘం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పైతర గ్రామ మాజీ సర్పంచ్ మురళి గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, ఎల్లయ్య, సహకార సంఘం డైరెక్టర్ జీవన్, సహకార సంఘం సిఈఓ నవీన్, సిబ్బంది దుర్గేష్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్ అందజేత



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 28:** శివ్వంపేట మండలం తాళ్లపల్లి తండా గ్రామ పంచాయతీకి చెందిన గూగులోత్ సోమ్లా భార్య దుర్గి కి 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజీరెడ్డి సహకారంతో శివ్వంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూలిమామిడి నవీన్ గుప్త చేతుల మీదిగా తాళ్లపల్లి తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గేమ్సింగ్ నాయక్ అందజేయడం జరిగింది,వారి వెంట ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్,సొమ్లు నాయక్ ఉన్నారు.

## తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.



**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 28:** మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. మాజీ మంత్రి నివాసం హైదరాబాదులోని కోకాపేటలో తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి.అనంతరం హరీష్ రావు ని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించని ఆ భగవంతుని ప్రార్థించారు.

## చివరి తేదీ 30 అక్టోబర్. ఈ కేవైసీ ఉపాధి హామీ

**కల్హే ర్. 28.అక్టోబర్. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లా లోని మండలం కేంద్రం కల్హే ర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆధార్ అనుసందనంతో పాటు చేసుకోవాలి చేసుకోవడం వలన కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల తరపున ఎటువంటి పథకానికి అర్హులైన ఖచ్చితంగా జాబ్ కార్డ్ (ఉపాధి హామీ కార్డు) తప్పనిసరి కావున ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేసుకోవాల్సిందిగా మనవి.చేసుకోకపోతే మీ పేరు మరియు జాబ్ కార్డ్ (ఉపాధి హామీ కార్డు) ఆటోమెటిగ్గా తొలగించబడుతుంది కావున ఎంత తొందరగా అయితే అంత తొందరగా చేసుకోగలరు.



# ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" జాతీయ సమైక్యతకు ప్రతీక




### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

### సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్పూర్తిదాయకం

### సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్

**సంగారెడ్డి , అక్టోబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించబోయే "మేరా యువభారత్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ పోస్టర్ను విడుదల చేశారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... దేశసమైక్యతకోసం పోరాడిన మహనీయుడు, ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ ఆశయసాధన మనందరి లక్ష్యం అని , భారతదేశాన్ని ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ గా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడు తన వంతు సాయం చేయాలని పిలుపునిచ్చారు. దేశం ముందు , ఆ తర్వాతే ఏదైనా అనే ఆలోచనతో యువత ముందుకు రావాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని కళాశాలల్లో ఉపన్యాసాలు, వ్యాసరచన, రంగోలి వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, పోలీస్, విద్య, వైద్య తదితర ప్రభుత్వ శాఖలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. అంతకుముందు సంగారెడ్డి జిల్లా యువజన సంక్షేమ శాఖ కార్యాలయములో - అక్టోబర్ 31 తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు నిర్వహించబోయే సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలపై ఉమ్మడి మెదక్ జిల్లా మేరా యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భముగాఆయన మాట్లాడుతూ ... దేశసమైక్యతకోసం పోరాడిన మహనీయుడు, ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ ఆశయసాధన మనందరి లక్ష్యంగా ఆయన 150వ జయంతని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని , ఏక్ భారత్ - ఆత్మనిర్భర్ భారత్సస పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారు . - ఇందులో భాగంగా ఏక్తా ర్యాలీ (సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర , కలిసి నడుద్దాం.. విజయవంతంచేద్దాం, - ఈ ఏక్తా ర్యాలీ కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు . నిర్వహించబోయే కార్యక్రమాలు ఈనెల 31 న సర్దార్ పటేల్ విగ్రహాలకు నివాళులు, - కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా లోని ఐ. బి గెస్ట్ హౌస్ నుండి నుంచి పోతరెడ్డి చౌరస్తా, వరకు ఎక్త మార్చ్ , - కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఈ ఎకతా మార్చ్ నిర్వహిస్తున్నారు. - అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు ఈ ఎక్తా యాత్రలు నిర్వహించబోతున్నామని తెలిపారు . సంగారెడ్డి లో నిర్వహించబోయే మేరా యువ భారత్ ఎక్తా ర్యాలీ లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి కశిం బేగ్, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్లు రాజు గౌడ్, పాపయ్య, నాయకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా మహిళలకు స్వీట్ బాక్స్, చీరలు పంపిణీ






### బిఆర్ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండల గ్రామాలలో ఏ వ్యక్తికైనా ఆపద ఉందని తెలిస్తే ఆదుకొని ఆర్థికంగా సహాయం చేసే గుణం, రైతన్న బాధపడితే కన్నీళ్లు తుడిచేందుకు ముందడుగు వేసి మంచి గుణం, యువత చదువుకోవడానికి కాలినడకతో వెళ్ళినందుకు సైకిలు పంపిణీ చేసి విద్యార్థుల కళ్ళల్లో ఆనందాలు నింపి, ముసలవ్వ నడవడానికి కర్రలు పంపిణీ చేసి, వర్షంలో తడవకుండా మండలంలోని ప్రతి గ్రామంలో గొడుగులు పంపిణీ చేసి, మొన్నటికి మునగా గుంతపల్లి గ్రామస్తులందరికీ ఎరువు కొరత ఉండొద్దని ప్రతి కుటుంబానికి ఎరువు బస్తాలు అందించారు. ఇవే కాకుండా అనేక అభివృద్ధి మంచి కార్యక్రమాలు చేసిన గుంతపల్లి గ్రామానికి చెందిన పడమటి అనంతరెడ్డి జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని చర్ల గోపులారం గ్రామంలో మహిళలకు పుట్టినరోజు కానుకగా స్వీట్ బాక్స్ తో పాటు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంశీ గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.

# తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులు

## హరీష్ రావును పరామర్శించిన కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు



**కొల్చారం, అక్టోబర్ 28,( ప్రజా జ్యోతి )** మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణం తీవ్ర బాధాకరం అని కొల్చారం మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మండల యువత అధ్యక్షులు సంతోష్ రావులు అన్నారు. మంగళవారం హైదరాబాదు లోని వారి నివాసంలో సత్యనారాయణ రావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, మండల యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, తుక్కాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## ఉపాధ్యాయునిగా, ఎంఈఓ గా ధనుంజయ్ సేవలు చిరస్మరణీయం.

## జిల్లా విద్యాధికారి రాధా కిషన్




**అల్లాదుర్గం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. విధుల్లో చేరిన నాటి నుండి అవర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. అల్లాదుర్గం మండల విద్యాధికారి ధనుంజయ్ పదవి విరమణ సందర్భంగా మండల పరిధిలోని ముస్లాపూర్ ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సభలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తన ఉపాధ్యాయ వృత్తిలో ధనుంజయ్ అంకితభావంతో పనిచేశాడని, ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఏ పాఠశాలలో పనిచేసిన విద్యార్థులను క్రమశిక్షణ, ఉత్తమ బోధనతో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఎంఈఓ ధనుంజయ్ పదవి విరమణ పొందడం బాధాకరమైన ఉద్యోగరీత్య సహజమని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర హెడ్మాస్టర్ల సంఘం కోశాధికారి తుకారం, జిల్లా అధ్యక్షులు మధుమోహన్లు మాట్లాడుతూ వృత్తిలో క్రమశిక్షణకు కట్టుబడి, సమయపాలన పాటిస్తూ, విద్యార్థులను మంచి విద్యాబోధన అందించిన మంచి వ్యక్తి అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా, ఎంఈఓ గా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం ఎంఈఓ ధనుంజయ దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లక్ష్మణ్, రమేష్, నర్సింలు, వివిధ పార్టీ నాయకులు నిమ్మరమేష్, బ్రహ్మం, కచూర్ రావు, తో పాటు వివిధ మండలాలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ తప్పితే సమాజానికి ప్రమాదం

# విద్యతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించాలి






## ఎస్ ఐ శ్రీశైలం

**నారాయణఖేడ్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు క్రమశిక్షణ తప్పితే సమాజానికి పెను ప్రమాదం ఉంటుందని, విద్యతోపాటు విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించాలని, చదువుతోనే విద్యార్థుల జీవితాలు వెలుగు నింపుతాయని, చిన్న నాటి నుండి చట్టాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. చదువుతోనే విద్యార్థుల జీవితాలు వెలుగు నిస్తాయని చిన్ననాటి నుండి విద్యార్థులు క్రమశిక్షణతో గురువుల దగ్గర విద్యను నేర్చుకొని చట్టాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఓ పాఠశాల విద్యార్థులకు పోలీస్ గురించి చెప్పారన్నారు. ఎలాంటి కేసులు వస్తుంటాయి వాటికి తామెల కేసులు నమోదు చేస్తున్నారో చెప్పారు. పోలీస్ స్టేషన్ మొత్తం తిరిగి విద్యార్థులు గమనించారు. తాము నిత్యం నిర్వహిస్తున్న విధి నిర్వహణ గురించి తెలిపారు. అన్ని రంగాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్నప్పుడే విద్యార్థులు తమ గోల్ ను రీచ్ అవుతారని అన్నారు.పోలీసు చట్టాలు, విధులు, షీ టీమ్స్, భరోసా సెంటర్లు, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్ ఉపయోగాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ నిబంధనలు తదితర వాటిపై వివరించారు. పోలీసులు నేరస్తులను పట్టుకోవడానికే కాదు.. సమాజంలో శాంతిభద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారనితెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నార.

## జీవితంపై విరక్తితో ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి చెరువులో దూకి ఆత్మహత్య




**అల్లాదుర్గం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామ దుబ్బచెరువులో పడి ఓ ప్రైవేట్ బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబీకుల పోలీసుల కథనం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన వడ్ల నాగాచారి ( 35.) హైదరాబాద్ పరిధిలోని గాజులరామారంలో ఓ ప్రైవేట్ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేసేవాడు అయ్యప్ప మాల వేసుకుంటానని భార్యకు చెప్పి సోమవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి సాయంత్రం అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ చెరువు వద్దకు చేరుకున్నాడు. ద్విచక్ర వాహనం, బ్యాగు, ఐడి కార్డు, చెరువు కట్ట పై ఉంచి భార్యతో ఫోన్లో వీడియో కాల్ ద్వారా చెరువు చూపించి నాకు బ్రతకడం ఇష్టం లేదని చెరువులో దూకి ఆత్మహత్య పాల్పడినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతునికి గత కొద్దిరోజులుగా మానసిక స్థితి బాగోలేదని, కుటుంబీకులు తెలిపారని ,మంగళవారం ప్రొద్దున గజ ఈతగాళ్ల సహాయంతో శవాన్ని బయట తీసి పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి





**పెద్ద శంకరంపేట్ (ప్రజా జ్యోతి)** జిల్లా లోని పెద్దశంకరంపేట మండలం లోని వీరోజిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ కిష్టప్పగారి కిషన్ (70) గుండెపోటుతో మంగళవారం స్వర్గస్థులై నారు. కె. కిష్టన్న గుండెపోటు రావడం తో హైదరాబాద్ ప్రైవేటు దవాఖానలో అడ్మిట్ చేయగా మంగళవారం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కంగా ఉంటూ పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారు. ఆయన మృతిప పట్ల నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎం.పీ.పీ. జంగం శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. మండల బీ.ఆర్.ఎస్. నాయకులు కిషన్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### తుప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**తూప్రాన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 28**

తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మాసాయిపేట రైతువేదికలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.భారీ వర్షాల సూచన ఉండడంతో రైతులు ధాన్యం నూర్పిడిని వాయిదా వేసుకోవాలని ఇంతకుముందే నోరు ఫీడ్ నూర్పిడి చేసిన రైతులు ధాన్యం



తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జయచంద్ర రెడ్డి సూచించారు. ధాన్యం తూకంను వర్షాలు తగ్గేవరకు వాయిదా వేయాలని అధికారులకు తెలిపారు. ధాన్యమును రైతులు మధ్య దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఎంపీడీవో విగ్నేశ్వర్, ఏవో కవిత, ఐకెపి సిబ్బంది, గ్రామ పంచాయతీల కార్యదర్శి, ఈ పి ఓ లు, వివో ఏలు, సీసీలు పాల్గొన్నారు

# అవినీతికి తావు లేకుండా సమర్ధ పాలనే లక్ష్యం




### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 28 అక్టోబర్ :** అవినీతికి తావు లేకుండా పారదర్శకతతో కూడిన సమర్ధ పాలనే లక్ష్యంగా ముందుకు పోతున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవా లను సోమవారం నుండి నవంబరు 2వ తేదీ వరకు నిర్వహణ.మంగళవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియం లో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు స్టేట్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణలో భాగంగా విజిలెన్స్ డీఎస్పీ సతీష్ రెడ్డి, సీ.ఐ లు నాగుల్ మీరా , ప్రశాంత్, హరికృష్ణ విజిలెన్స్ ఏ.జీ, కోటేశ్వర్ రెడ్డి, విజిలెన్స్ ఏ.ఓ కలిసి కలెక్టర్ సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై క్విజ్ పోటీలు, వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, వీధి నాటకా లు, గ్రామసభలు నిర్వహించా లని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. అవినీతికి తావు లేకుండా పారదర్శక తతో కూడిన పని సంస్కృతిని నెలకొల్పేలా ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి నిజాయితీగా సామాజిక బాధ్యతగా మెలగాలని సూచించా రు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగు తుందని మెదక్ జిల్లాలో జవాబుదారితనం పారదర్శకత తో కూడిన పాలనే లక్ష్యంగా ఈ ఆఫీస్ విధానాన్ని అమలుచేసి సమగ్ర పాలన దిశగా ముందుకు పోతున్నామ న్నారు.అన్ని శాఖల కార్యకలాపాల ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం ద్వారా తీసుకు రావడం వల్ల ఫైల్ మేనేజ్మెంట్ సిస్టం క్రమ పద్ధతిలో ఉండటమే కాకుండా ఉద్యోగి బదిలీపై వెళ్లినా కూడా మళ్లీ వచ్చే నూతన ఉద్యోగికి శాఖల పనితీరుపై అవగాహన కొరకు ఫైల్స్ భద్రంగా ఉంటాయి అన్నారు. అవినీతిని నిరోధించడంలో పౌరులంద రూ భాగస్వాము లు కావాలని ప్రోత్సహించ డం, సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనం యొక్క సంస్కృతిని బలోపేతం చేయడం దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. అదేవిధంగా సోషల్ మీడియా ద్వారా వీటి గురించి విస్తృతం గా అవగా హన కల్పించాలని కోరారు. అనంతరం విజిలెన్స్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు . కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ నగేష్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.